ChimataMusic.com
Patha Patala Parnasala

# ఊగిసలాడకే మనసా.. నువ్వు ఉబలాటపడకే మనసా

చిత్రం: కొత్తనీరు (1981)

పాడినవారు: ఎస్. పి. శైలజ

సంగీతం: రమేష్ నాయుడు

గీత రచయిత: ఆరుద్ర

---

పల్లవి:

ఊగిసలాడకే మనసా.. నువ్వు ఉబలాటపడకే మనసా

ఊగిసలాడకే మనసా.. నువ్వు ఉబలాటపడకే మనసా..ఆఆ..ఆఆ..ఆ

ఊసు పోలేదనో.. ఆశగా ఉందనో.. ఉద్రూతలూగకే మనసా

ఊగిసలాడకే మనసా.. నువ్వు ఉబలాటపడకే మనసా..

ChimataMusic.com
Patha Patala Parnasala

చరణం 1:

తలలోన ముడిచాక.. విలువైన పువ్వైనా..

దైవపూజకు తగదు మనసా.. దైవపూజకు తగదు మనసా

పొరపాటు చేసావో దిగజారిపోతావు.. నగుబాటు తప్పదు మనసా

పెడదారి మురిపాలు.. మొదటికే మోసాలు..

చాలు నీ వేషాలు మనసా..

చాలు నీ వేషాలు మనసా

ఊగిసలాడకే మనసా.. నువ్వు ఉబలాటపడకే మనసా.. ఆఆ..ఆఆ..ఆ

చరణం 2:

తుమ్మెదలు చెలరేగి తోటలో ముసిరేను..

దిమ్మరిని నమ్మకే మనసా.. దేశ దిమ్మరిని నమ్మకే మనసా

చపలచిత్తము విపరీతమౌతుంది.. చలియించకే వెర్రి మనసా

కపటాలు సరదాలు.. కవ్వించు సరసాలు..

కాలు జారేనేమో మనసా..

కాలు జారేనేమో మనసా

ఊగిసలాడకే మనసా.. నువ్వు ఉబలాటపడకే మనసా

ఊగిసలాడకే మనసా.. నువ్వు ఉబలాటపడకే మనసా

ఊసు పోలేదనో.. ఆశగా ఉందనో.. ఉత్రూతలూగకే మనసా.. ఆఆ..ఆఆ..ఆ

ఊగిసలాడకే మనసా.. నువ్వు ఉబలాటపడకే మనసా

ChimataMusic.com
Patha Patala Parnasala